విశాఖ సిటీ | గురువారం |
మార్చి | 23 | 2017
సాక్షి
Date: 23/03/17 Page 20

# ఐఐఎం విశాఖ డైరెక్టర్‌గా చంద్రశేఖర్


బాధ్యతలు స్వీకరిస్తున్న చంద్రశేఖర్

**ఏయూ క్యాంపస్(విశాఖ తూర్పు):** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖ తొలి సంచాలకుడిగా ఆచార్య ఎం.చంద్రశేఖర్ బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐఐఎం విశాఖ ఒక ప్రత్యేకతను నిలుపుకొంటూ సాగుతుందన్నారు. సమగ్ర అభ్యసనం, వినూత్న పాఠ్యాంశాలు, అంతర్జాతీయాకరణ నేపథ్యంలో పరిశ్రమల అనుసంధానం జరుగుతుందని చెప్పారు. విద్యార్థుల్లో తదనుగుణంగా సామర్థ్యాలను పెంపొందిస్తామన్నారు. ఆచార్య చంద్రశేఖర్ అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(అస్కి)లో ఆచార్యునిగా 2002 నుంచి సేవలు అందిస్తున్నారు. ఐఐటీ ఢిల్లీ, ముంబయిలలో చదువుకున్నారు. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ విద్యలలో ఈయన మంచి నిపుణుడు. సెంటర్ ఫర్ పబ్లిక్ పాలసీ, గవర్నెన్స్ అండ్ పెర్ఫార్మెన్స్ సంచాలకునిగా, సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ టెక్నాలజీ సంచాలకునిగా, రీసెర్చ్ కన్సల్టింగ్ డీన్‌గా విభిన్న బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు.